మహంకాళి నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న రవికుమార్‌యాదవ్

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఉజ్జయిని మహంకాళి నగర్‌లో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఆదివారం సీనియర్ నాయకుడు నర్సింగ్ యాదవ్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో రాము, వెంకట్, ఆంజనేయులు, పాండు, శ్రీనివాస్, రమణ, చందయ్య, చాంద్, సైదులు, అశోక్, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ



ఆల్విన్‌కాలనీ: పాపారాయుడు నగర్‌లోని దేవిస్థాన్ విల్లాస్‌లో అయ్యప్పస్వామి మహా పడిపూజను ఆదివారం నిర్వహించారు. కన్నె స్వాములు నరేందర్ స్వామి, సురేష్ స్వామిల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురు స్వామి పడిపూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శివాలయంలో అన్నదానం ప్రారంభం



అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్ సతీష్ గౌడ్ తదితరులు

బాలానగర్: ఫతేనగర్ శివాలయంలో ధర్మశాస్త్ర అయ్యప్ప మండల కాల దీక్ష ప్రారంభమైంది. అయ్యప్ప మాలధారణ స్వాములకు డిసెంబర్ 28 వరకు నిత్య అన్నదానం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం దుర్గేష్ స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గురుస్వామి పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ నర్సింగ్‌రావు, శేఖర్ గౌడ్, స్వామి నరేందర్ గౌడ్, విజయ్, మూర్తి, సుదేశ్, హరీష్, సాయి, సురేంద్ర, ఆంజనేయులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షల వెల్లువ



ఓల్డ్‌బోయిన్‌పల్లి: రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌గా డాక్టర్ గుమ్మడి వెన్నెలను రాష్ట్ర ప్రభుత్వం నియమించడంతో కాంగ్రెస్ నాయకులు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దండుగుల అశోక్ ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో దీన యాదవ్, రాజు, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

తారకరాం నగర్‌లో గ్యార్వీ వేడుకలు



ఎల్లమ్మబండలో జరిగిన గ్యార్వీ ఉత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: తారకరాం నగర్‌లో ఆదివారం జరిగిన గ్యార్వీ ఉత్సవంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, షౌకత్ అలీ మున్నా, కరీం, జగదీష్, ఖాజా, శివ, సంతోష్ బిరాదర్, యాకుబ్, సంపత్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

స్తంభాన్ని ఢీకొని ద్విచక్రవాహనదారుడు మృతి

కేపీహెచ్‌బీకాలనీ: మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి కరెంటు స్తంభాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మాదాపూర్ చంద్రనాయక్ నగర్‌కు చెందిన యెండ ప్రదీప్ (25) శనివారం ఉదయం 9:30 గంటలకు తన విధుల నిమిత్తం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లాడు. తిరిగి అర్ధరాత్రి సుమారు 3 గంటల తరువాత కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్ ఇందు ఫార్చ్యూన్ అపార్టుమెంట్స్ సమీపంలో మితిమీరిన వేగంతో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. దీంతో తలకు, ఛాతీకి, మొహానికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ప్రదీప్ సోదరుడు శంకర్‌రావు విషయాన్ని పోలీసులకు తెలియజేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అమరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలివ్వాలి

• ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఉద్యమకారులకు జ్ఞాపికలను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు



కార్పొరేటర్ సత్యనారాయణతో కలిసి ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తదితరులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: స్వరాష్ట్ర ఉద్యమ అమరవీరుల కుటుంబాలను గుర్తించి, వారికి ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ చైర్మన్ వాసుయాదవ్, ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్ ఆధ్వర్యంలో మల్లికార్జు నగర్‌లోని ఎస్.ఎన్ ఆర్ బంకిట్ హాల్‌లో ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నాయకత్వంలో వివిధ రూపాల్లో పోరాటాలు జరిగాయన్నారు. ఉద్యమకారులను ఎప్పటికీ మర్చిపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఉద్యమకారులు ఖాదీర్, ప్రభుకుమార్ గుప్తా, శశికళ, మక్కాల సత్యనారాయణ, మట్టి శ్రీను, మేకల హరినాథ్, నాయకులు నరేందర్‌గౌడ్, మక్కాల నర్సింగ్ రావు, సయ్యద్ ఏజాజ్, రాజు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందాల బల్దేవ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు జానకిరెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ గుండు దయానంద్, రాంబాబు, జగన్‌యాదవ్, కంటోన్మెంట్ ఇన్‌చార్జి ప్రభుగుప్తా తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కూకట్‌పల్లి: క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం రూ.3.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

గ్యార్వీ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో మైనార్టీ సీనియర్ నాయకుడు సమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ వేడుకలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అన్నదాన సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

మేడ్చల్ కలెక్టర్ గౌతమ్

సాక్షి,సిటీబ్యూరో: గ్రూపు-3 పరీక్షల నేపథ్యంలో సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లా అధికారులు గ్రూపు-3 పరీక్షల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ప్రకటించారు.

టీఎన్‌జీవోస్ హాస్టల్ ఫోరం అధ్యక్షుడి నియామకం

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా టీఎన్‌జీవోస్ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడిగా ఎం.మాణిక్యం, కార్యదర్శిగా కె.కమల్ దాసు ఎన్నికయ్యారు. ఫోరం ఎన్నికలు కలెక్టరేట్‌లోని మినీ సమావేశంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు రవిప్రకాష్ హాజరయ్యారు. ఈ కొత్త కమిటీ మూడేళ్ల వరకు కొనసాగుతుందని ఎన్నికల అధికారి శ్రీనివాస్ వివరించారు. నూతన ఫోరం కమిటీలో కోశాధికారిగా తిరుపతయ్య, ఉపాధ్యక్షుడిగా నరసింహ, జాయింట్ సెక్రటరీగా జ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాఘవేంద్ర, ప్రచార కార్యదర్శిగా శ్రవణ్, ఈసీ సభ్యులుగా శ్రీనివాస్, వెంకటలక్ష్మిలు ఎన్నికయ్యారు.

19న వైద్యారోగ్య శాఖ అభ్యర్థులకు కౌన్సెలింగ్

డీఎంహెచ్ఓ డాక్టర్ రఘునాథ్‌స్వామి

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు ఈనెల19 న ఉదయం 10.30 గంటలకు మేడ్చల్ కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్, కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్ఓ డా. రఘునాథ్‌స్వామి ప్రకటించారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, స్థానికతకు సంబంధించిన ధృవపత్రాలతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు. ఫేక్ ఫోన్ కాల్స్ అని అనుమానం వస్తే 9440446106, టోల్ ఫ్రీ నంబర్ 1064 ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

22న దివ్యాంగులకు క్రీడా పోటీలు

జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత

సాక్షి,సిటీబ్యూరో: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో జూనియర్ విభాగం (10 నుంచి 17 ఏళ్లు), సీనియర్ విభాగం (18 నుంచి 54 ఏళ్లు) వయస్సు ఉన్న దివ్యాంగులకు ఈనెల 22న నేరేడ్‌మెట్‌లోని రామకృష్ణపురం ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత తెలిపారు. ఆసక్తి కలిగిన దివ్యాంగులు ఈనెల 21 ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తమ పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. ఆటల పోటీల్లో భాగంగా చెస్, ట్రైసైకిల్, రన్నింగ్, షాట్‌పుట్ క్రీడలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

మైనారిటీలకు ఉచిత శిక్షణ

సాక్షి,సిటీబ్యూరో: మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మైనారిటీ స్టడీ సర్కిల్ ద్వారా ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బుద్ధులు, జైనులు, పార్శీయుల కోసం ఐఈఎల్‌టీఎస్, జీఆర్ఈ, టీఓఈఎఫ్ఎల్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ అభివృద్ధి శాఖ అధికారి కె.వీణా తెలిపారు. హైదరాబాద్ గన్‌ఫౌండ్రీలో మైనార్టీ స్టడీ సర్కిల్ సెంటర్‌లో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ ఫోటో, విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు తీసుకుని ఈనెల 18 నుంచి 30 వరకు పేరు నమోదు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అదనపు వివరాల కోసం 040-23236112.



మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఎంతో ప్రత్యేకమైన కొత్త సేకరణ స్వర్ణాకృతిని కూకట్‌పల్లి షోరూంలో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినియోగదారులు, మలబార్ మేనేజ్‌మెంట్, స్టోర్ హెడ్ హాజరయ్యారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పీ. అహ్మద్ మాట్లాడుతూ.. హస్తకళలతో తయారు చేసిన ప్రతి స్వర్ణాకృతి బంగారు ఆభరణంతో, అందంతో పాటు, వారసత్వాన్ని వేడుకగా జరుపుకుంటున్నామన్నారు. - కూకట్‌పల్లి

వన భోజనాలతో సత్సంబంధాలు



వన భోజన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు



వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు, నిర్వాహకులు

• ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మోతీనగర్: వన భోజనాలతో మనుషుల మధ్య సత్సంబంధాలు, ప్రేమానురాగాలు ఏర్పడుతాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్ బ్యాంక్ కాలనీలో గౌడ శెట్టి బలిజ వారు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్తీక మాసం ఎంతో పవిత్రమైందని, ఈ మాసంలో చేపట్టే ఏ శుభ కార్యాలైనా విజయవంతంగా పూర్తి అవుతాయని తెలిపారు. వన భోజనాలు నిర్వహించడం వల్ల సుదూర ప్రాంతాల్లో ఉన్న బంధువులు, కుటుంబ సభ్యులు, కుల పెద్దలు అందరూ ఒక చోట కలుసుకోవటం ఆనందంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబిహా బేగం, డివిజన్ కో ఆర్డినేటర్ తిమ్మారెడ్డి వీరారెడ్డి, నాయకులు బుల్లు శ్రీనివాసరావు, రవీందర్‌రెడ్డి, అమ్ములు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..

ఆల్విన్‌కాలనీ: నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదిత్యనగర్‌లో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు డాక్టర్ ముదిగొండ శివప్రసాద్, డాక్టర్ ఎన్. అనంత లక్ష్మి హాజరై కార్తీక మాస ప్రాధాన్యతను, హిందూ సంప్రదాయాల గొప్పదనం గురించి వివరించారు. వేద పండితులు రుద్రాభిషేకం, సామూహిక వ్రతాలు, దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన చేపట్టారు. కార్యక్రమంలో రాధాకృష్ణమూర్తి, సుబ్బరాయశర్మ, శ్రీనివాస్, సుధాకర్, నర్సింహారావు, కరుణాకర్, శంకర్, శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, భువనేశ్వరి, రమణి, కల్యాణి, బాల పరమేశ్వరి, పార్వతి, ఛాయాదేవి, మూర్తి, కులకర్ణి, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

వన భోజనాలు ఎంతో పవిత్రం

మోతీనగర్: కార్తీక మాసంలో నిర్వహించే వన భోజనాలు ఎంతో పవిత్రమైనవని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం మూసాపేట డివిజన్ బాలాజీ స్వర్ణపురి కాలనీలో మోతీనగర్ కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన భోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సరానికి ఒక రోజు అందరు సమిష్టిగా కలవటం సంతోషించదగ్గ విషయమన్నారు. కమ్మ సంఘం ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆంజనేయ ప్రసాద్, అసెంబ్లీ వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, నాయకులు లాయర్ రాజా, సత్య కుమార్, బుల్లయ్య, కుటుంబ రావు, బాపయ్య చౌదరి, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తదితరులు



వన భోజనాల కార్యక్రమంలో కార్పొరేటర్ రోజాదేవి తదితరులు

వివేకానందనగర్‌లో వన భోజనాలు

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్‌లో వాకర్స్ అసోసియేషన్ శ్రీ విజయ సీనియర్ సిటిజన్ అసోసియేషన్, ఆర్ట్ అండ్ బార్ ఆధ్వర్యంలో పటేల్‌కుంట పార్కులో వివేకానందనగర్ అపార్టుమెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక మాసం సందర్భంగా పూజా కార్యక్రమం, వన భోజనాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొన్నారు.

మందుబాబులకు అడ్డాగా ఆల్విన్ కాలనీ

పబ్లిక్ ప్రాంతాల్లోనే మందుబాబులు, పోకిరీల ఆగడాలు

- బెంబేలెత్తిపోతున్నా స్థానికులు
- బస్టాప్‌లో వాహనాల పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలి వేడుకోలు



ఆల్విన్‌కాలనీ బస్టాప్‌లో తాగి పడేసిన సీసాలు

ఆల్విన్‌కాలనీ: అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ఆల్విన్‌కాలనీ పరిసర ప్రాంతాలు మారుతున్నాయి. పోకిరీలు, మందుబాబులు కాలనీలోని కూడళ్లలో, ఖాళీ ప్రదేశాలు, బస్టాప్ ప్రాంతాల్లో తిష్టవేసి మందు, గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవిస్తూ అలజడి సృష్టిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. చీకటి పడిందంటే చాలు పెచ్చిరిల్లిపోతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వారి మీదకు దాడులకు దిగుతున్నారు. స్థానికులతో పాటు ఎల్లమ్మబండ, చుట్టు పక్కల ప్రాంతాల్లోని మందుబాబులు, పోకిరీలు స్వైర విహారం చేస్తూ ఈ కాలనీలో అరాచకాలకు, దొంగతనాలకు, దాడులకు దిగుతున్నారు. ఆల్విన్‌కాలనీ ఫేజ్ 2లోని చివరి బస్టాప్‌లో టాక్సీలు, ఆటోలు, డీసీఎంలు, టిప్పర్లు, జేసీబీల వంటి వాటిని పార్కింగ్ చేస్తున్నారు. అదే స్థలంలో మందు బాబులు, పోకిరీలు సాయంత్రం నుంచి అర్ధ రాత్రి వరకు తిష్ట వేసి మందు తాగుతూ చిందులు వేస్తూ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. ఆర్‌టీసీ బస్సులు కాలనీకి వస్తే కనీసం పార్కింగ్ కోసం కూడా స్థలం లేకుండా రోడ్డు మీదనే ప్రయాణికులను ఎక్కించుకునే విధంగా పలు వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. రోడ్డు మీద బస్సులు ఆపడంతో ట్రాఫిక్ జాం అయి ఆర్‌టీసీ డ్రైవర్లు సతమతమవుతున్నారు. అంతేకాకుండా శివాలయం వెనుక వీధిలో, జీఎస్ఆర్ నగర్‌లో, ధరణినగర్ కనకదుర్గమ్మ ఆలయం పరిసర ప్రాంతాల్లో, పరికి చెరువు కట్టపైన, తులసినగర్ శివారులు, ఎల్లమ్మబండ, ఎన్‌టీఆర్‌నగర్, సిక్కుల కాలనీ తదితర ప్రాంతాల్లో విచ్చల విడిగా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారు. వాటికి అలవాటు పడ్డ యువకులు ఈ ప్రాంతాల్లో రాత్రి, పగలు అనే తేడా లేకుండా కలియతిరుగుతూ మత్తులో అటుగా వచ్చే వారిపై దాడులకు దిగుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రాంతాల్లో మత్తు పదార్థాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బస్టాప్‌లో పార్కింగ్ చేయకుండా సంబంధిత అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొంటున్నారు.



ఆల్విన్‌కాలనీ బస్టాప్‌లో పార్కింగ్ చేసిన వాహనాలు

శివలింగ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



ఉత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహయాదవ్ తదితరులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అంజయ్యనగర్‌లోని శివాలయంలో శివలింగ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రజక సాగర సంఘం ఆధ్వర్యంలో వేడుకలు జరుగుతున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దర్శించుకున్నారు. కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బాలయ్య, కమిటీ సభ్యులు సత్యనారాయణ, కొండయ్య, రాములు వెంకటయ్య, చంద్రయ్య, నాయకులు మన్నె ఉదయ్ యాదవ్, కర్రె జంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మోతీనగర్: విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ రాకేష్ గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ అయ్యప్ప సొసైటీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు రుచి టిఫిన్ సెంటర్, ప్లాట్ నెం. 450 నుంచి 490, చంద్రనాయక్ తండా, బాలాజీ ఆలయం, అయ్యప్ప సొసైటీ ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ఆల్విన్‌కాలనీ: విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. మైత్రీనగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 4:30 గంటల వరకు విజ్ఞానపురి కాలనీ, ప్రశాంత్‌నగర్, సాయిబాబా నగర్ కాలనీ, మైత్రినగర్ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.